ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి

బీఆర్ఎస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు

ఖమ్మం, ఏప్రిల్ 20 : పార్లమెంట్ ఎన్నికల్లో తనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఉదయం ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం, ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కాలేజ్ గ్రౌండ్‌లో వాకర్స్‌ను కలిసి ఓటు అభ్యర్థించారు. ఆయనతోపాటు కార్పొరేటర్లు మోతారపు సుధాకర్, దండా జ్యోతిరెడ్డి, వాకర్స్‌క్లబ్ సభ్యులు గోడ్డేటి మాధవరావు, చెరుకూరి రమేశ్, నెల్లూరు చంద్రయ్య, సాధినేని నర్సింహారావు, ఉన్నం వెంకటేశ్వరావు, సుధాకర్, రామచంద్రయ్య, రాంబాబు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా నామా విలేకరులతో మాట్లాడుతూ చేతగాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజల్ని మోసం చేస్తున్నదని అన్నారు. ఎక్కడికి వెళ్లినా కాంగ్రెస్‌కు ఓటేసి పొరపాటు చేశామని అన్నివర్గాల ప్రజలు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. రైతులు, మహిళలు, బడుగు, బలహీనవర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. తన ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తున్నట్లు తెలిపారు.

కృషి ఫొటో స్టూడియోలో..

ఖమ్మం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 20 : నగరంలోని కృషి ఫోటో స్టూడియోను నామా నాగేశ్వరరావు సందర్శించారు. పలువురిని కలిసి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఫొటో స్టూడియో అధినేత చావా సంపత్ నామాకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానించారు.

నేడు బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం

కారేపల్లి, ఏప్రిల్ 20: బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక వైఎస్ఎన్ గార్డెన్‌లో ఏర్పాటు చేసినట్లు జడ్పీటీసీ వాంకుడోత్ జగన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర,ఎ మ్మెల్సీ తాతా మధు, వైరా నియోజకవర్గ ఇన్‌చార్జి బానోత్ మదన్‌లాల్‌లు హాజరవుతారని, మండలంలోని ప్రజాప్రతినిధులు,నాయకులు,ముఖ్యకార్తలు వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

రేపు రూరల్‌లో...

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 24: బీఆర్ఎస్ మండల విస్తృత స్థాయి సమావేశం సోమవారం ఉదయం 10 గంటలకు మండలంలోని పోలెపల్లి గ్రామంలోని సీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, జిల్లా అధ్యక్షుడు తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్‌రెడ్డి, సండ్ర వెంకటవీరయ్య హాజరవుతారన్నారు. గ్రామ అధ్యక్ష్య,కార్యదర్శులు, ప్రజాప్రతినిధిలు సకాలంలో హాజరుకావాలని కోరారు.

నేడు హోమియోపతి మందులు పంపిణీ

కారేపల్లి, ఏప్రిల్ 20: వడదెబ్బ నివారణకు సంబంధించి హోమియోపతి మందులను ఆదివారం ఉదయం స్థానిక శివాలయంలో ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు హోమియోపతి మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పరికపండ్ల అశోక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బీఆర్ఎస్ నాయకుల నివాళి

ఎర్రుపాలెం, ఏప్రిల్ 20: మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు సతీమణి విజయలక్ష్మి శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నివాళి అర్పించిన వారిలో జడ్పీటీసీ శీలం కవిత, మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి, మండల కమిటీ సభ్యులు ఉన్నారు.

పెద్దతండాలో మౌలిక వసతులు కల్పించాలి

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 20: పెద్దతండా పంచాయతీలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ శనివారం ఎంపీడీవో కుమార్‌కు సీపీఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. బానోత్ గడ్డా నాయక్, దేవా నాయక్, బోడ బాలాజీ, మాలోత్ సంధ్యా, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వడదెబ్బ పట్ల అవగాహన కలిగి ఉండాలి

బోనకల్లు, ఏప్రిల్ 20: వడదెబ్బకు గురికాకుండా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని మండల వైద్యాధికారి స్రవంతి సూచించారు. శనివారం మండలంలోని సీతానాగారం, గార్లపాడు, పెద్దబీరవల్లి, రాయన్నపేట గ్రామాల్లో ఆరోగ్య వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజు, వైద్యాధికారిణి స్రవంతి మాట్లాడుతూ ఉపాధి కూలీలకు వడదెబ్బ తగులకుండా నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. సీహెచ్‌వో శ్రీనివాస్, సూపర్‌వైజర్ దానయ్య, రాజ్యలక్ష్మి, స్వర్ణమార్త పాల్గొన్నారు.

గురుకుల ఫలితాల్లో ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ

చింతకాని, ఏప్రిల్ 20: ప్రభుత్వం ప్రకటించిన టీజీ సెట్–5వ తరగతి ఎంట్రన్స్ ఫలితాల్లో బస్వాపురం, నర్సింహాపురం, ప్రొద్దుటూరు, నాగిలిగొండ, చిన్నమండవ పాఠశాలల్లో చదువుతున్న 28మంది విద్యార్థులు వివిధ గురుకుల పాఠశాలల్లో సీట్లు సాధించారు. వీరిని హెచ్ ఎంలు, ఉపాధ్యాయులు, అధికారులు అభినంధించారు.

ఎర్రుపాలెంలో...

ఎర్రుపాలెం, ఏప్రిల్ 20: గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో చేరేందుకు ఫిబ్రవరి 22న నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో మండలంలోని నర్సింహాపురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 11మంది పరీక్ష రాసి 11 మంది సీట్లు సాధించారని హెచ్ఎం తెలిపారు. విద్యార్థులను ఎంఈవో వై ప్రభాకర్, పాఠశాల సముదాయ చైర్మన్ సీహెచ్ రంగారెడ్డి, ఆదర్శ అమ్మ కమిటీ చైర్మన్ ఎస్ బంగారమ్మ, ఎంపీటీసీ ఎస్ జయలక్ష్మి, హెచ్ఎం ఎం నాగేశ్వరరెడ్డి అభినందించారు.

ఉపాధి పనులను పరిశీలించిన డీఆర్‌డీవో

కొణిజర్ల, ఏప్రిల్ 20: మండలంలోని చిన్నగోపతి, తనికెళ్ల గ్రామాల్లో ఉపాధి హామీ పనులను డీఆర్‌డీవో సన్యాసయ్య శనివారం పరిశీలించారు. సౌకర్యాలు కల్పించాలని సూచించారు. వర్క్‌సైట్ కొలతల ప్రకారం పని చేయాలని, ఉదయం 6 గంటల వరకే పనికి రావాలని, ఉదయం 11 గంటల వరకు కొలతల ప్రకారం రూ.300 వచ్చేలా పని చేయాలన్నారు. ఎంపీడీవో రోజారాణి, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంకుల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

ఖమ్మం వ్యవసాయం, ఏప్రిల్ 20: బ్యాంకు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మరిన్ని ఉద్యమాలు చేస్తామని, ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణను అడ్డుకుంటామని ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏఐబీఈఏ) నాయకులు స్పష్టం చేశారు. ఖమ్మంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలో శనివారం సాయంత్రం జరిగిన సంఘం 79వ వ్యవస్థాపక దినోత్సవంలో వారు మాట్లాడారు. అనంతరం వివిధ బ్యాంకుల్లో దినసరి వేతనాలపై పనిచేస్తున్న సిబ్బందికి నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఏఐటీయూసీ నాయకుడు నర్సింహరావు, ఏఐబీఈఏ నేతలు పాశం నాగేందర్, గాదె లక్ష్మీనారాయణ, రాజేశ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఏఐబీఈఏ నాయకులు

ఇద్దరు సైబర్ నేరగాళ్ల అరెస్టు

ఖమ్మం, ఏప్రిల్ 20 : నిరుద్యోగ యువతను లక్ష్యంగా చేసుకొని మోసాలు చేస్తున్న ఇద్దరు సైబర్ నేరగాళ్లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ శనివారం తెలిపారు. నల్లగొండ జిల్లాకు చెందిన పారేపల్లి సాయికృష్ణ అలియాస్ సాయి, అతడి సహచరుడు రావులపాటి శివ హైదరాబాద్ ఎల్‌బీనగర్‌లో నివాసముంటున్నారు. వెబ్ సైట్లలో వివిధ ఇంజినీరింగ్ కాలేజీల హెచ్‌వోడీల ఫోన్‌నెంబర్లు సేకరించి వారికి ఫోన్‌చేసి తమ పాత విద్యార్థిగా, ఐబీఎం కంపెనీలో ఉద్యోగం చేసినట్లుగా పరిచయం చేసుకొని కాలేజ్ విద్యార్థులకు పలు మల్టీనేషన్ కంపెనీల్లో బ్యాక్ డోర్ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని నమ్మించారు. కాలేజీల హెచ్‌వోడీలు సైతం వారి మాయలో పడి ఐటీ కంపెనీలో ప్లేస్‌మెంట్ కోసం ఈ ఫోన్‌నెంబర్లను సంప్రదించాలని సైబర్ నేరగాళ్ల ఇచ్చిన ఫోన్‌నెంబర్లను ఆయా కాలేజీ వాట్సాప్ గ్రూపుల్లో పోస్ట్ చేశారు. నిరుద్యోగ యువత, విద్యార్థులు హెచ్‌వోడీలు ఇచ్చిన నెంబర్ కావడంతో నిర్భయంగా ఫోన్‌నెంబర్లకు కాల్ చేశారు. విద్యార్థులకు ఉద్యోగం ఆశ చూపి వల వేసిన సైబర్ నేరగాళ్లు ముందుగా రూ.35 వేలు చెల్లించాలని, కంపెనీ జీతం వచ్చిన తర్వాత మరో రూ.35 వేలు చెల్లించాలని నమ్మించి మోసం చేయడం మొదలుపెట్టారు. ఖమ్మానికి చెందిన ఇద్దరు యువతల నుంచి రూ.70 వేలను యూపీఐ పే ద్వారా చెల్లించారు. తదుపరి రోజు ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో మోసపోయినట్లు గుర్తించిన బాధితులు మార్చి 27న చేసిన ఫిర్యాదు చేశారు. సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులకు ఖమ్మంతోపాటు కరీంనగర్, నల్లగొండ, హైదరాబాద్, జగిత్యాల, గుంటూరు, రాజమండ్రి జిల్లాలో సుమారు 50 మంది బాధితులు ఉన్నట్లు గుర్తించారు. జల్సాలకు అలవాటుపడిన నిందితులను చాకచక్యంగా ఖమ్మం కొత్త బస్టాండులో ఏప్రిల్ 18వ తేదీన అదుపులోకి తీసుకొని 19న రిమాండ్‌కు తరలించినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ క్రైం ఏసీపీ ఫణింద్ర, సీఐ శివకుమార్, ఎస్సైలు రంజిత్, విజయకుమార్‌ను అభినందించారు.

పోలీస్ కమిషనర్ సునీల్‌దత్

వ్యయ ఖర్చుల లెక్కలు పకడ్బందీగా చేపట్టాలి

ఎన్నికల వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణ స్వామి, శంకరనంద్ మిశ్రా

ఖమ్మం, ఏప్రిల్ 20 : వ్యయ ఖర్చుల లెక్కలు పకడ్బందీగా చేపట్టాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణస్వామి, శంకర నంద్ మిశ్రా అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ బృందాలకు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో వ్యయ పరిశీలకులు పాల్గొని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ధన, మద్యం, ప్రలోభాల నియంత్రణకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. లోకసభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థికి రూ.95 లక్షల ఖర్చు పరిమితి ఉందన్నారు. నామినేషన్ వేసినప్పటి నుంచి ఖర్చు అభ్యర్థి ఖాతాలో చూపాలన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, రేడియో, సోషల్ మీడియా తదితర మాధ్యమాల్లో ప్రచార ఖర్చంతా పరిగణలోకి తీసుకోవాలన్నారు. ర్యాలీలు, సభలు, వాహనాల ద్వారా ప్రచారంపై నిఘా పెట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి మురళీధర్‌రావు, సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అరుణ్ ప్రసాత్ కృష్ణస్వామి, శంకరనంద్ మిశ్రా

గుట్టను మాయం చేస్తున్న మట్టి మాఫియా

మధిర, ఏప్రిల్ 20: మట్టి మాఫియా చేతుల్లో ఎండపల్లిగట్టు గుట్ట మాయవుతుందని బీజేపీ మధిర నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఆ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మండలంలోని సిరిపురంలో గల ఎండపల్లిగట్టు దగ్గర మట్టి తోలకం పేరుతో గుట్టను మట్టి మాఫియాదారులు మాయం చేస్తున్నారని ఆరోపించారు. సంబంధిత అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఎండపల్లిగట్టు ప్రాంతంలో ఒకచోట లీజును తీసుకొని మరోప్రాంతంలో అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. ఇదే విషయంపై అనేక సార్లు అధికారులకు మొరపెట్టినా తూతూ మంత్రంగా సర్వే చేసి చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు. అధికారులు ఇప్పటికైనా గుట్టను కాపాడాలన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు పాపట్ల రమేశ్, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాగేశ్వరరావు

అత్తింటి ఎదుట గృహిణి ధర్నా

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 20: అత్తింటి నుంచి వేధింపులకు గురవుతున్న ఓ గృహిణి శనివారం ఉదయం పట్టణంలో అత్తింటి ఎదుట ధర్నాకు చేపట్టింది. పట్టణంలోని బైపాస్ రోడ్‌లో నివాసముంటున్న పోతరాజు సతీశ్‌కు ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం వెంకటాయపాలేనికి చెందిన సంపూర్ణకు 2018లో వివాహమైంది. వీరిరువురి దాంపత్యం కొద్దిరోజులు సజావుగానే సాగింది. వీరికి కుమారుడు జన్మించాడు. రెండేళ్ల నుంచి సతీష్ తల్లి మేరీరాణి, ఆడపడుచు సౌజన్య, భర్త సతీశ్ వేధింపులకు గురి చేస్తున్నారని సంపూర్ణ ఆరోపించింది. తనను హింసిస్తూ అన్నం పెట్టకుండా ఇబ్బందులు పెడుతున్నారని, కనీసం బిడ్డ బాగోగులు చూడకుండా భర్త నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించింది. శనివారం కుటుంబ సభ్యులతో కలిసి భర్త ఇంటి ఎదుట ఆందోళన చేపట్టింది. తనకు న్యాయం చేసి బిడ్డ ఆలనాపాలనా చూసుకోవాలని వేడుకుంటుంది. విషయం తెలుసుకున్న కుటుంబ పెద్దలు సాయంత్రం ఇరువురి మధ్య సయోధ్య కుదర్చడంతో ధర్నా విరమించినట్లు తెలిసింది.

కుటుంబసభ్యులతో ధర్నాకు దిగిన సంపూర్ణ

జూనియర్ న్యాయవాదులు అనునిత్యం అధ్యయనం చేయాలి

ఐఏఎల్ స్టడీ సర్కిల్‌లో సీనియర్ సివిల్ జడ్జి అరుణకుమారి

సత్తుపల్లి, ఏప్రిల్ 20: నూతనంగా న్యాయవాద వృత్తిలోకి వచ్చిన జూనియర్ న్యాయవాదులు అనునిత్యం కేసుల తీర్పులను అధ్యయనం చేయాలని సత్తుపల్లి సీనియర్ సివిల్ జడ్జి అరుణకుమారి అన్నారు. శనివారం కళాభారతిలో ఐఏఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ ఇమాంవలి అధ్యక్షతన జరిగిన ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టడీ సర్కిల్‌లో ఆమె మాట్లాడారు. గౌరవ ప్రదమైన వృత్తిని ఎంచుకోవడం సంతోషించదగిన విషయమని, ఒక వ్యక్తి ప్రాణాన్ని కాపాడేందుకు న్యాయవాద వృత్తి ఎంతో తోడ్పడుతుందన్నారు. తెలంగాణ బార్ అసోసియేషన్ సభ్యుడు దుస్సా జనార్ధన్ మాట్లాడుతూ నూతనంగా వచ్చిన చట్టాలను అధ్యయనం చేయాల్సిన అవసరం జూనియర్ న్యాయవాదులపై ఉందన్నారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా చీఫ్ లీగల్ ఎయిడ్ మామిడి హనుమంతరావు, వరంగల్ ఆదర్శ లా కళాశాల అధ్యాపకుడు పీ తేజారెడ్డి, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ లతీఫ్, ఓరుగంటి శేషగిరిరావు, ఉపాధ్యక్షుడు కే ఉమా మహేశ్వరరావు, టీ అరుణ, కోశాధికారి శరత్‌బాబు, సత్తుపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆడమ్స్, సీనియర్ న్యాయవాదులు ఎస్.లక్ష్మణరావు, కే వెంకటేశ్వరరావు, ఎం అజయ్‌కుమార్, సీహెచ్ కృష్ణప్రసాద్, ఎస్‌కే బుజ్జిసాహెబ్, కే విజయ్‌కుమార్, సీహెచ్ రామారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీనియర్ సివిల్‌జడ్జి అరుణకుమారి

బంధం విజయకు నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు

బోనకల్లు, ఏప్రిల్ 20: మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు సతీమణి విజయ శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, జడ్పీ చైర్మన్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు విజయ భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. నివాళి అర్పించిన వారిలో మొండితోక జయకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, చేబ్రోలు మల్లికార్జునరావు, బానోత్ కొండ, వేమూరి ప్రసాద్, రావూరి శ్రీనివాసరావు, పల్లపోతు వెంకటేశ్వరరావు, మోదుగుల నాగేశ్వరరావు, షేక్ హుస్సేన్, ఇటికాల శ్రీనివాసరావు, పైడిపల్లి కిశోర్, కోట రాంబాబు, చింతలచెరువు కోటేశ్వరరావు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

బంధం శ్రీనివాసరావుకు పరామర్శ

ఖమ్మం, ఏప్రిల్ 20 : బంధం శ్రీనివాసరావు భార్య విజయలక్ష్మి శనివారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా ఫోన్‌లో శ్రీనివాసరావును పరామర్శించారు.

బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలి

ఎంపీ నామా నాగేశ్వరరావు

వైరాటౌన్, ఏప్రిల్ 20: పార్లమెంటులో ప్రజావాణిని వినిపించాలంటే బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక మిట్టపల్లి కల్యాణ మండపంలో జరిగిన బీఆర్ఎస్ కొణిజర్ల మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో నామా మాట్లాడారు. మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. త్వరలో జరుగనున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలను తగిన బుద్ధి చెప్పాలన్నారు. కేసీఆర్ సారధ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. తాను ఎంపీగా ఉండబట్టే రాష్ట్రానికి వేల కోట్ల నిధులు వచ్చాయని నామ అన్నారు. బీజేపీ మోసపూరిత వాగ్దానాలను నమ్మవద్దని, కులాలు, మతాలను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నామా నాగేశ్వరరావు, పువ్వాడ అజయ్‌కుమార్

నేడు 'నెలనెలా వెన్నెల'

ఖమ్మం, ఏప్రిల్ 20 : ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో ఈ నెల 21వ తేదీ ఆదివారం సాయంత్రం ఆరు గంటలకు 'నెలనెలా వెన్నెల' కార్యక్రమం ఉంటుందని అమరజీవి అన్నాబత్తుల రవీంద్రనాథ్, కళా సాంస్కృతిక సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు మోటమర్రి జగన్మోహన్‌రావు, అన్నాబత్తుల సుబ్రమణ్యకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉషోదయ కళానికేతన్ కాట్రపాడు వారి 'విముక్తి' నాటిక ప్రదర్శన ఉంటుందని, స్థానిక కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. కళాకారులు, కళాభిమానులు, ప్రేక్షకులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 20 : నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ రాముయాదవ్ తెలిపారు. 2024 విద్యా సంవత్సరానికి డిప్లొమా, డిగ్రీ, పీజీ కోర్సుల్లో మెరిట్ స్కాలర్‌షిప్ టెస్ట్ ద్వారా ఫీజులో రాయితీ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మే 16వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు 9030610033లో సంప్రదించాలని కోరారు.

యూనివర్సిటీ కార్యక్రమాలపై సమావేశం

నగరంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో విద్యనభ్యసిస్తున్న అభ్యర్థులకు ఆదివారం ఉదయం యూనివర్సిటీ కార్యక్రమాలపై అవగాహన నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జాకీరుల్లా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తప్పక హాజరుకావాలని కోరారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

మధిర, ఏప్రిల్ 20: మున్సిపాలిటీ పరిధిలోని ఎంప్లాయీస్ కాలనీలోని ఫైర్‌స్టేషన్‌లో అగ్నిప్రమాదాల వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఇన్‌చార్జి ఫైర్ ఆఫీసర్ బండారు రాంబాబు మాట్లాడుతూ పట్టణంలోని వివిధ రద్దీ కూడళ్లలో ప్రజలకు అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించామన్నారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో బీ నాగేశ్వరరావు, బీ అనంతరామిరెడ్డి, బీ భాస్కర్, ఎం సతీశ్, టీ మోహన్, కే చెన్నారావు, జీ శ్రీను, కృష్ణప్రసాద్, రాంప్రసాద్, సర్వేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా బొమ్మ కళాశాల వార్షికోత్సవం

జోష్ నింపిన హీరోయిన్ అనన్య నాగళ్ళ

ఖమ్మం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 20 : ఖమ్మం నగరంలోని బొమ్మ ఇంజినీరింగ్ కళాశాల 18వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా వకీల్‌సాబ్ ఫేమ్ సినీ హీరోయిన్ అనన్య నాగళ్ళ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇలాంటి వేడుకలు విద్యార్థి దశలో అద్భుతమన్నారు. ఉద్యోగం చేసే సమయంలో ఇలా ఆడిపాడలేమన్నారు. విద్యార్థులతో కలిసి స్టెప్పులేశారు. విద్యార్థులు కేరింతలతో సందడి చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బొమ్మ రాజేశ్వరరావు, వైస్ చైర్మన్ బొమ్మ సత్యప్రసాద్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఊదారు శ్రీధర్, లక్ష్మీ రాజ్యం, అనూష, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అనన్య నాగళ్ళ

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మధిర, ఏప్రిల్ 20: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను మధిర ఎస్సై సంధ్య శనివారం పట్టుకున్నారు. మండలంలోని అంబారుపేట వైపు నుంచి మధిరకు ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను అంబారుపేట చెరువు కట్టపై నిలిపి పత్రాలను పరిశీలించగా డ్రైవర్ వద్ద ఇసుక తరలింపు అనుమతులు లేకపోవడంతో ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మండలంలో ఎంపీ నామా

పెనుబల్లి, ఏప్రిల్ 20: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు శనివారం మండలంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, నాయకులు, కార్యకర్తలతో ప్రచారం నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఇళ్ల వద్దకు వెళ్లి పలకరిస్తూ ఆప్యాయతగా మాట్లాడుతున్నారు. సండ్ర ప్రతి కార్యకర్తను, నాయకుడిని పేరుపేరున పరిచయం చేస్తూ ముందుకు సాగిస్తున్నారు. దీంతో మండల బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతన ఉత్తేజం నెలకొంది.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మదన్‌లాల్

వైరాటౌన్, ఏప్రిల్ 20: ఏన్కూరు మాజీ సర్పంచ్ చిర్రా రుక్మిణి భర్త చిర్రా వెంకన్న రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ ఎన్కూరు వెళ్లి వెంకన్